‘ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న..సాయం చేయడానికి ఉండాల్సింది డబ్బుకాదు..సాయం చేయాలన్న మనసు..’ అని తన అసమాన సేవలతో ప్రపంచానికే సరికొత్త సందేశాన్నిచ్చిన సేవామూర్తి సెయింట్ మదర్ థెరిస్సా చెప్పిన ఈ మాటలే ఆమెకు స్ఫూర్తి.. సమాజంలో పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, మహిళల కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అనాథలు, అభాగ్యులే ఆమె సేవకు లక్ష్యం. ఉద్యోగ రిత్యా పల్లెటూళ్లలో తిరుగుతూ వారి కష్టాలను కండ్లారా చూసి చలించిపోయారు. వారి కష్టాలకు తనవంతు బాసటగా నిలవాలన్న సంకల్పంతో కొల్లి ఫౌండేషన్‌కు అంకురార్పణ చేశారు. అలా ఎదుటి వారి కష్టాలను తన కష్టాలుగా భావించే ఆమె ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు సైతం అభినందనలు తెలియజేస్తున్నారు. కష్ట జీవుల కల్పతరువుగా, ఆపన్నులకు అండగా సేవా కార్యక్రమాలతో ముందుకెళుతున్న ఆమె మరెవరో కాదు.. పాల్వంచకు చెందిన కొల్లి కల్పన. ఇందుకు సంబంధించి కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం...



శామ్, డిసెంబర్14(కెరటం ప్రతినిధి)

# కష్ట జీవుల కల్పతరువు

# కొల్లి కల్పన

- ఫౌండేషన్ స్థాపించి ఏడాది కాకముందే వందలాది మందికి చేయూత
- ఇప్పటి వరకు దాదాపు 200 గ్రామాలలో సేవా కార్యక్రమాలు
- సాయం కోసం వెళ్తే నిరుస్సాహ పరిచినా వెనక్కి తగ్గని ధీరత్వం
- భర్త సహకారంతో సొంత ఖర్చులతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సేవ
- ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రశంసలు..

## కొల్లి ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు అండ...





పాల్వంచకు చెందిన కొల్లి కల్పన ప్రాథమిక విద్య 10వ తరగతి వరకు ఆమె ఖమ్మం జిల్లా వైరాలో పూర్తి చేశారు. కల్పన తల్లిదండ్రులు హేమలత, తండ్రి రాధాకృష్ణ ఆమెను చిన్ననాటి నుండే ఎదుటి వారికి సేవ చేయాలన్న ఆలోచన కలిగించారు. అనంతరం పై చదువులను హైదరాబాద్‌లో పూర్తి చేశారు. భర్త గోపి రామచందన్ చౌదరి స్వగ్రామం ఏలూరు (పశ్చిమ గోదావరి జిల్లా) కాగా, ఉద్యోగ రిత్యా కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్‌మెంట్‌లో డేటా మేనేజర్‌గా పనిచేస్తున్నారు. వీరికి భవిష్య, జైస్య అనే ఇద్దరు పిల్లలున్నారు.

### కొల్లి ఫౌండేషన్ స్థాపన అంకురార్పణ ఇలా...


ఎదుటి వారికి సేవ చేయాలన్న ఆశయంతో కొల్లి కల్పన 2021 నుంచి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నప్పటకీ 2024 మార్చిలో కొల్లి ఫౌండేషన్ రిజిస్టర్ చేసుకొని మరింత ప్రణాళికలో సేవా కార్యక్రమాలు చేస్తోంది. ముఖ్యంగా తన ఫౌండేషన్ విద్య కోసం, ఆడపిల్లల అవసరాల కోసం పనిచేస్తుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ సేవలు కొనసాగుతున్నాయి. ఉద్యోగంలో భాగంగా పల్లెటూర్లు గ్రామాలల్లో తిరుగుతూ వాళ్ళ సమస్యలపై, అధ్యయనం చేశారు. ఇప్పటి వరకు దాదాపు 200 గ్రామాలలో సేవా కార్యక్రమాలు చేశారు. ఒక్క భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే కొల్లి ఫౌండేషన్ రిజిస్టర్ అయ్యాక దాదాపు 30 కార్యక్రమాలు సంవత్సరం తిరగక ముందే చేశారు.



## ఒక్క ఆడుగుతో ఆరంభమై...

కొల్లి ఫౌండేషన్ తొలుత కల్పన ఒక్క అడుగుతో ఆరంభమైంది. సంస్థకు అంకురార్పణ జరిగిన రోజున 7గురు సభ్యులుగా ఏర్పడింది. ఇప్పటి వరకు ఆమె సొంత ఖర్చులతో ఈ సేవా కార్యక్రమాలు చేపట్టారు. వారం మొత్తం ఆఫీసులో పనిచేసి వారాంతంలో ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఫౌండేషన్ కోసం చాలా మందిని కలిసారు. వాళ్ళు సహాయం చేయకపోగా నీకు అవసరమా అని నిరుస్సాహ పరిచారు. అయినా వారి మాటలను పట్టించుకోకుండా ఎంతో మందికి చేయూతనిస్తున్నారు. ఖమ్మం జిల్లా ఆడబిడ్డగా ఎంత కష్టం వచ్చినా ఈ ఫౌండేషన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి తను





ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. ఎవరైనా దాతలు, కంపెనీలు, ప్రభుత్వ సంస్థలు ముందుకు వస్తే ఇంకా మంచి స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలోనే భద్రాది కొత్తగూడెం జిల్లాను అగ్రస్థాయిలో నిలబెట్టాలన్నది తన కోరిక అన్నారు. తనకు వివాహమైన తరువాత ఎలాగైనా ఉన్నతంగా చదువుకోవా లనే పట్టుదలతో పై చదువులు కంప్లీట్ చేశానని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ పరీక్షలు గ్రూప్-1 సివిల్ సర్వీస్ క్వాలిఫై అయ్యారు. కానీ చివరలో కొద్ది మార్కుల తేడాతో ఉద్యోగం కోల్పోయారు. కలెక్టర్ అవ్వాలన్న కల నెరవేరలేదు. అయినా పర్లేదు ఎలాగైనా ప్రజలకి సేవ చేయలనే సంకల్పంతో కొల్లి ఫౌండేషన్‌ను స్థాపించాను. చదువుకోవడానికి అవకాశం ఇచ్చిన వారి ఇంటిపేరుతోనే అందరికి అవకాశాలు ఇవ్వాలనికి కొల్లి ఫౌండేషన్ రూపం దాల్చిందని కల్పన తెలిపారు.

## నిరుపేదలకు కొల్లి ఫౌండేషన్ అండ..

అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమైన గొబ్బెల సతీష్ వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. మారుమూల ఏజెన్సీ గ్రామమైన గట్టుమల్ల పంచాయతీ గంగమ్మ కాలనీ నందు ఉన్న అంగన్వాడి కేంద్రంలో మరుగుదొడ్డి లేక వారు పడుతున్న ఇబ్బందులను చూసి రూ.35 వేల రూపాయలతో మరుగుదొడ్లను నిర్మించారు. ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడం కోసం వారికి డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. రేగళ్లపాడు తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 30 మంది విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు పెన్సిల్ చక్మార్ ఎరేజర్ స్కేల్ ఒక సంవత్సరానికి సరిపడా అందించారు. ఉయ్యాల వాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 29 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్ పెన్సిల్ చక్మార్ ఎరేజర్ స్కేల్ ఒక సంవత్సరానికి సరిపడా అందించారు. కొత్తూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు చదువుకుంటున్న 25 విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్ పెన్సిల్ ఎరేజర్ స్కేల్ ఒక సంవత్సరానికి సరిపడా ఉచితంగా అందించారు. కరకగూడెం మండలం రేగళ్ల గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల నందు చదువుకుంటున్న 35 మంది విద్యార్థులకు ఉచిత నోటిఫికేషన్, పెన్సిల్ చక్మార్ ఎరేజర్ తదితర వస్తువులు ఒక సంవత్సరానికి సరిపడావి అందించడం జరిగింది పాత పాల్వంచ మెయిన్ రోడ్ లో నివసిస్తున్న వికలాంగులైన ఒక మహిళకు 35 వేల రూపాయల ఆర్థిక సహాయంతో బ్యాటరీ సైకిల్ అందించారు. మైలారం గ్రామవాసి తల సేమియా వ్యాధితో బాధపడుతున్న మాఫ్రిన్ అనే యువతికి బ్లడ్ ఏర్పాటు చేయించి ఒక నెలకు సరిపడా మందులను అందించారు. మైలారం వాసి దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న విషయం తెలిసి వారికి ఒక నెలకు సరిపడా కిరాణా సామాన్లు మెడిసిన్లు అందించారు. జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తున్న కూడా మారుమూల ఏజెన్సీ గ్రామమైన మైలారంలో మెడికల్ క్యాంపు నిర్వహించి 200 మంది పేద ప్రజలు వైద్యం చేయించుకునే విధంగా క్యాంపు నిర్వహించారు. వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆటోలను ఏర్పాటు చేశారు. పాల్వంచ డిగ్రీ కాలేజీలో యువతకు సేఫ్టీ స్కిల్స్, లైఫ్ స్కిల్స్ పై యూత్ ఎంపవర్మెంట్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మం మున్నేరు నది వరద ప్రవాహానికి గురైన జలగం నగర్ జిల్లా పరిషత్ పాఠశాలకు నోట్ పుస్తకాలను తంబూరి దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. బూర్గంపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టులో అంగన్వాడి కేంద్రాలకు 30 కుర్చీలను అందజేశారు. నందమూరి తారక రామారావు 75 సంవత్సరాలు సినీ వజ్రోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా యర్రుపాలెం మండలం గుంటుపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన మెడికల్ విద్యార్థి మోదుగు సాధనకు మంత్రి తుమ్మల చేతుల మీదుగా కొల్లి ఫౌండేషన్ నిర్వాహకురాలు కొల్లి కల్పన చౌదరి బుక్స్ కొరకు 13వేల రూపాయలను ఆర్థిక సాయం చేశారు. వారి తల్లి చనిపోయింది తండ్రి కూలి పని ఇందిరమ్మ ఇల్లు అంతే. ఆదిలాబాద్‌లో ఉచిత సీటు వచ్చింది ఎంబీబీఎస్ రెండో సంవత్సరం చదువుతుంది.









